**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : జులై 28, 2016.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.
విజయవాడ.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: పుష్కర విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు తెల్లవస్త్రాలు, విభూది ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను వెనక్కి తీసుకోవాలని కోరుతూ...**

పుష్కర విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులు ఖచ్చితంగా తెల్లపంచె, కండువా/ చీరలతో యాత్రికులను ఓం నమఃశివాయ, గోవిందా గోవిందా అంటూ సంబోధించాలని రాష్ట్రప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సరైంది కాదని సిపిఐ(యం) అభిప్రాయపడుతున్నది.

భక్తులను మర్యాద పూర్వకంగా, పలకరించడం వారికి అవసరమైన సూచనలు, సహాయం చేయడంలో ఎవరికీ అభ్యంతరం ఉండదు. ఓం నమఃశివాయ, గోవిందా అంటూ అందరూ సంబోధించాలనడం సమంజసం కాదు. అంతేకాక ఉద్యోగులు బొట్టును, విభూదిని ధరించాలనే నిబంధన కూడా ఈ కోవకే చెందుతుంది. ఇతర మతస్థుల మనోభావాలను గాయపరచడమే. ఒక మతం అభిప్రాయాల్ని ఇతరులపై రుద్దడమే అవుతుంది. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. దాని బదులుగా బ్యాడ్జీలు ధరించడం ద్వారా యాత్రికులు వీరిని గుర్తించే ఏర్పాటు చేయవచ్చు.

గోదావరి పుష్కరాలనాటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నాను. మనది లౌకిక రాజ్యం. అన్ని మతాలను సమానంగా ఆదరించి సమభావాలతో చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నది. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన తెల్లవస్త్రాలు, విభూధి ధరించాలని భక్తులను ఓం నమఃశివాయ, గోవిందా గోవిందా అని సంభోదించాలనే ఆదేశాలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

(signature)

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి